# కోల్ బెల్ట్ గులాబీమయం

**- ఏర్పాట్లను పరిశీలించిన విప్ సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని**

మందమర్రి, సెప్టెంబర్ 30 : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం గులాబీ మయమైంది. రోడ్లు, వీధులు గులాబీ జెండాలతో రెపరెపలాడుతున్నాయి. కోల్‌బెల్ట్ రహదారిపై పార్టీ కార్యకర్తలు గులాబీ తోరణాలు కట్టారు. మందమర్రి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు ఆదివారం ఐటీ, పురపాలక శాఖ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పర్యటన సందర్భంగా నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు. మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూంలు, సమ్మక్క-సారలమ్మ మహిళా భవనం, కేసీఆర్ కమ్యూనిటీ హాలు, ట్యాంక్‌బండ్‌లను ప్రారంభించడంతోపాటు రూ.45 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పట్టణంలో రోడ్‌షోకు నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక బీఆర్‌ఎస్ బీ1 కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకానితో కలిసి ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ దిశానిర్దేశం చేశారు.



మందమర్రిలో తుదిమెరుగులు దిద్దుకుంటున్న హెలిప్యాడ్

మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల నుంచి వార్డుకు 500 మంది చొప్పును మంత్రి కేటీఆర్ రోడ్‌షో తరలించాలని సూచించారు. రోడ్‌షో అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల ఠాగూర్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రోడ్‌షో సమావేశం నిర్వహించనున్న మార్కెట్ సెంటర్, ఇరుమూలల రహదారులను పరిశీలించారు. రోడ్‌షో సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.

# క్యాతనపల్లి ప్రగతి నివేదన సభకు సర్వం సిద్ధం

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 30 : మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో రూ.35 కోట్ల పనులకు ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కే.తారకరామారావు ప్రారంభోత్సవం చేయనున్నారు. గాంధారి వనం కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్‌కు భూమిపూజ చేస్తారు. రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పరిశీలించి, డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలతోపాటు ఠాగూర్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. మంత్రి పర్యటన సందర్భంగా నాయకులు, అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు 25 వేల మందిని తరలించేందుకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు ప్రజలను సమాయత్తం చేస్తున్నారు. బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేత, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి, డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్, బీఆర్‌ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు..

**- గృహలక్ష్మి కింద రూ.3 లక్షలు**

నేడు జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులకు విప్ బాల్క సుమన్ శుభవార్త చెప్పారు. గతంలో జూన్ 2, ఆగస్టు 15న ప్రభుత్వపరంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సీసీఎల్‌ఏ నుంచి కలెక్టర్‌కు వచ్చిన సర్క్యులర్ కాపీని విడుదల చేశారు. వీలైనంత త్వరగా స్థలాలు గుర్తించి మళ్లీ సీసీఎల్‌ఏ కమిషనర్‌కు ప్రపోజల్ పంపిస్తామని చెప్పారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి, గృహలక్ష్మి కింద రూ.3 లక్షలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. మాతోపాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న, తెలంగాణ పోరాటంలో కష్టపడిన జర్నలిస్టులకు సీఎం కేసీఆర్‌తోడుగా ఉంటారన్నారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రభు త్వం జర్నలిస్టుల సంక్షేమానికి పని చేస్తున్నదని స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా పర్యటన అనంతరం మంత్రి కేటీఆర్ రామగుండం, పెద్దపల్లి మున్సిపాలిటీల్లో పర్యటిస్తారని విప్ తెలిపారు.

# కార్మిక క్షేత్రానికి యువ కెరటం

**నేడు మంచిర్యాల జిల్లాలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన**



- రూ.312.96 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- రూ.500 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి భూమిపూజ
- రూ.20 కోట్ల కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ మొదటి దశ పనులకు శంకుస్థాపన
- మందమర్రిలో భారీ రోడ్ షో, రామకృష్ణాపూర్‌లో బహిరంగ సభ

మంచిర్యాల, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) నేడు(ఆదివారం) మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని మందమర్రి, రామకృష్ణాపూర్ మున్సిపాలిటీల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలోవిప్ బాల్క సుమన్ మాట్లాడారు. రెండు మున్సిపాలిటీలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించి రూ.312.96 కోట్ల అభివృద్ధి పనులు, కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. వీటితోపాటు జూన్ 9న సీఎం కేసీఆర్ శిలాఫలకం ఆవిష్కరించిన రూ.500 కోట్ల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తారని చెప్పారు. ఉదయం 9.30 గంటలకు పర్యటన మొదలై మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతోందన్నారు. భీమారం మండల పరిధిలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.14.53 కోట్లతో నిర్మించే రోడ్లు, బ్రిడ్జిలు, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో రూ.20.40 కోట్లతో నిర్మించే పది రోడ్ల పనులను మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. అలాగే రూ.11.70 కోట్లతో పాలవాగుపై పులిమడుగు,అందుగులపేట, సంద్రూన్‌పల్లి దగ్గర మూడు చోట్ల బ్రిడ్జిలు, చెన్నూర్ పక్కన అక్కెపెల్లి వాగుపై బ్రిడ్జి కమ్ చెక్ డ్యామ్‌ల నిర్మాణ పనులను మంత్రి ప్రారంభిస్తారని చెప్పారు. రూ.500 కోట్లతో మందమర్రి మండలం, శంకరపల్లిలో పామాయిల్ ఫ్యాక్టరీకి భూమిపూజ చేసిన అనంతరం మందమర్రి మున్సిపాలిటీలో రూ.204.8 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉం టాయన్నారు. అనంతరం మందమర్రి మార్కెట్ చౌరస్తా లో రోడ్ షో ఉంటుందని తెలిపారు. ముందు సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో సభ పెడుదామనుకున్నా, అక్కడ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉండడంతో కార్యక్రమాన్ని మందమర్రి మార్కెట్ చౌరస్తాకు మార్చినట్లు తెలిపారు. అక్కడ రోడ్ షో అనంతరం మంత్రి కేటీఆర్ ప్రసంగం ఉం టుందన్నారు. అక్కడి నుంచి క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.50కోట్లతో గాంధారి వనం సమీపంలో 250 ఎకరాల్లో నిర్మించే కేసీఆర్ అర్బన్ పార్క్ పనులకు భూమి పూజ చేస్తారన్నారు. రూ.20కోట్లతో మొదటి విడుత పనులు ప్రారంభిస్తారన్నారు. ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతంగా ఈ కేసీఆర్ అర్బన్ పార్క్ ఉంటుందన్నారు. మొత్తంగా ఈ మున్సిపాలిటీలో రూ.108.16 కోట్ల పనులు ప్రారంభం, శంకుస్థాపన చేస్తామన్నారు. అనంతరం రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతారని చెప్పారు. జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### అభివృద్ధి యజ్ఞాన్ని ఇలాగే కొనసాగించాలి..

గతంలో విస్మరణకు గురైన ప్రాంతం, వెనుకబడేయపడిన ప్రాంతం, గత పాలకులు, ప్రభుత్వాలు, పార్టీల హయాంలో నిర్లక్ష్యానికి గురైనది తూర్పు ఆదిలాబాద్ ప్రాంతం అని బాల్క సుమన్ అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో మంత్రుల సహకారంతో మా ఎంపీ వెంకటేశ్ నేతకాని, ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, ఆసిఫాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు కోనప్ప, సక్కు, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి అందరం కలిసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా సాగుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దాచిదాచి దయ్యాల పాలు చేసినట్లు, ఈనగాచి నక్కల పాలు చేయొద్దన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ఈ ప్రాంతాన్ని తిరిగి బీఆర్‌ఎస్ చేతిలో పెట్టాలన్నారు. మీ అందరి ఆశీర్వాదం బీఆర్‌ఎస్ పార్టీకి, స్థానిక శాసన సభ్యులుగా మా అందరికి ఉండాలన్నారు. కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంకటేశ్ నేతకాని, ఎమ్మెల్యే దివాకర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విప్ బాల్క సుమన్

# మరింత ప్రగతే లక్ష్యంగా..

**ఇటీవల మంచిర్యాల మున్సిపాలిటీకి రూ. 25 కోట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి**

- చేపట్టబోయే పనులపై ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- రేపో.. మాపో విడుదల కానున్న నిధులు

మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 30 : మంచిర్యాల మున్సిపాలిటీలో మరింత ప్రగతి సాధించే లక్ష్యంతో పాలకవర్గం అనేక పనులకు శ్రీకారం చుట్టబోతున్నది. జూన్ 30న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసిఫాబాద్ పర్యటన సందర్భంగా ఇతర మున్సిపాలిటీలతో పాటు మంచిర్యాల మున్సిపాలిటీకి కూడా రూ. 25 కోట్లు మంజూరుచేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పట్టణంలో చేపట్టాల్సిన పనులపై అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదలను పంపించారు. రేపో..మాపో నిధులు మంజూరుకానున్నాయి. మొత్తం రూ. 25 కోట్లతో మంచిర్యాల మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో దాదాపు 22 కిలో మీటర్ల మేర సిమెంటు రోడ్లు నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 19.30 కోట్లు వెచ్చించనున్నారు. దాదాపు 12 కిలోమీటర్ల మేర డ్రైనేజీలను నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం రూ. 4.70 కోట్లు ఖర్చుచేస్తున్నారు. ఈ పనులతో పాటు పట్టణంలోని తొమ్మిది ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. వీటికోసం దాదాపుగా రూ. 85 లక్షలు ఖర్చు చేయనున్నారు. మంచిర్యాల మున్సిపాలిటీలో ప్రతిపాదించిన పనులకు ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారని, ఇక నిధులు విడుదల చేయడమే మిగిలిందని స్థానిక నాయకులు తెలిపారు. జనరల్ ఫండ్, ఇతర స్కీంల నుంచి వచ్చే నిధులతో ఇప్పటికే పట్టణంలో చాలా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. కొత్తగా ఏర్పడిన కాలనీలు, శివారు ప్రాంతాల్లో రోడ్లు వెడల్పుగా ఉండడం, అక్కడ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలంటే పెద్ద మొత్తంలో నిధులు అవసరం ఉండగా, వాటిపై ఎక్కువ దృష్టి సారించలేదు. దీంతో ఆయా ప్రాంతాల్లో నివసించే ప్రజలు తరచూ తమకు రోడ్లు, డ్రైనేజీలు కావాలని కోరుతూ వస్తున్నారు. ఉన్న కొద్ది నిధులను ఒక్కవైపే ఖర్చు చేస్తే ఇతర ప్రాంతాల నుంచి వ్యతిరేకత వస్తుందన్న భావనతో పాలకవర్గ సభ్యులు సైతం ఇన్నాళ్లు దాటవేస్తూ వచ్చారు. కానీ ఈసారి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 25 కోట్లు మంజూరుచేయడంతో పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని నిర్ణయించారు.

పురపాలక సంఘ కార్యాలయం మంచిర్యాల





### ఊహకందని అభివృద్ధి

*సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మంచిర్యాల మున్సిపాలిటీకి త్వరలో రూ. 25 కోట్లు రాబోతున్నాయి. చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలకు ఆమోదం కూడా లభించింది. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. పట్టణంలోని అన్ని వార్డుల్లో అన్ని పనులు చేపడుతాం. ముఖ్యంగా కొత్తగా ఏర్పడ్డ కాలనీలు, శివారు ప్రాంతాలకు అధిక నిధులు వెచ్చిస్తాం. ఎన్నడూ లేనంతగా గడిచిన నాలుగేళ్లలో పట్టణాలు గణనీయంగా ప్రగతి సాధించాయి. ఊహకందని అభివృద్ధి జరుగుతుంది. ఇందులో భాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉంది.*

**- పెంట రాజయ్య, మున్సిపల్ చైర్మన్, మంచిర్యాల**

# బతుకమ్మ చీరలచ్చినయ్

**మంచిర్యాల జిల్లాకు చేరుకున్న సర్కారు కానుకలు**

- 25 రంగులు.. 600 డిజైన్ల చీరలు సరఫరా
- ఇప్పటికే 2.14 లక్షల రాక.. మిగతావి రేపో.. మాపో..
- పాత కలెక్టరేట్‌లో భద్రం
- అక్టోబర్ 4 నుంచి పంపిణీ



పాత కలెక్టరేట్‌లో నిలువ ఉంచుతున్న డీఆర్‌డీఏ సిబ్బంది



బతుకమ్మ చీరలు

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 30 : తెలంగాణ ప్రభుత్వం ఐదో విడుత బతుకమ్మ చీరల పంపిణీకి సిద్ధమైంది. మంచిర్యాల జిల్లాలో 2,84,940 మహిళలు ఉండగా, ఇప్పటికే 2.14 లక్షల చీరలు చేరుకున్నాయి. మిగితావి రేపో..మాపో రానున్నాయి. 25 రంగుల్లో.. 600 డిజైన్లలో బతుకమ్మ చీరలు వస్తుండగా, వాటిని పాత కలెక్టరేట్‌లో భద్ర పరిచారు. జిల్లాలోని 423 రేషన్ దుకాణాల ద్వారా అక్టోబర్ 4వ తేదీ నుంచి వీటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే కలెక్టర్ బదావత్ సంతోష్ ఆయా మండలాల తహశీల్దార్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. పంపిణీలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు.

### జిల్లాకు 2.84 లక్షల బతుకమ్మ చీరలు..

జిల్లాలోని 16 మండలాలు, ఏడు మున్సిపాలిటీల్లో మహిళలకు పంపిణీ చేసేందుకు 2,84,940 చీరలు అవసరమని అంచనా వేశారు. బెల్లంపల్లి మండలంలో 26,400 బతుకమ్మ చీరలు కేటాయించగా, భీమినికి 5,209, భీమారానికి 6,161, చెన్నూర్‌కు 20,405, దండేపల్లికి 19,787, హాజీపూర్‌కు 12,618, జైపూర్‌కు 13,038, జన్నారానికి 21,132, కన్నెపల్లికి 7,830, కాసిపేటకు 11,761, కోటపల్లికి 13,778, లక్షెట్టిపేటకు 19,354, మంచిర్యాలకు 31,571, మందమర్రికి 30,244, నస్పూర్‌కు 17,655, నెన్నెలకు 9,095, తాండూరుకు 11,730, వేమనపల్లి మండలానికి 7,172 బతుకమ్మ చీరలు అందించనున్నారు. త్వరలోనే జిల్లా కేంద్రం నుంచి ఆయా మండలాల్లోని రేషన్ దుకాణాలకు సరఫరా చేరవేసేందుకు డీఆర్‌డీఏ అధికారులు సిద్ధంగా ఉన్నారు. 18 ఏళ్లు పైబడిన మహిళలు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలతో రేషన్ దుకాణాలకు వెళ్లి సర్కారు కానుకలు పొందవచ్చు.

# అల్లరి

ALLARI

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| O | R | M | G | U | T | E | N | T |
| P | T | T | S | S | H | O | V | O |
| E | I | A | T | U | R | T | L | E |
| U | C | R | P | K | I | T | G | N |
| K | K | F | E | O | V | U | A | E |
| W | E | I | S | V | O | L | O | L |
| H | T | H | U | M | E | I | C | P |
| R | S | L | S | T | A | P | E | N |
| N | T | I | G | E | R | S | S | N |

**కింది పదాలు ఈ గడుల్లో ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించండి.**

TICKETS, TURTLE, TIGER, TENT, TULIPS

### చెప్పుకోండి



1. భారతదేశంలో పగులు లోయలో ప్రవహించే నదులు ఏవి?
2. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రంప తిరుగుబాటు నాయకుడు ఎవరు?
3. మానవ శరీరంలోని రక్తంలో ఐరన్ శాతం ఎంత?


### పెద్దల మాట



గొప్పదనం బలంలో లేదు. ఆ బలాన్ని వాడుకోవడంలో ఉంది.

**- సర్వేపల్లి రాధాకృష్ణన్**

## సేవ



**డిసెంబర్** నెల కావడంతో విపరీతమైన చలి వేస్తున్నది. ఇంట్లో పడుకున్న రాము.. చలికి గజగజా వణుకుతున్నాడు. అమ్మ తెచ్చిన దుప్పటి కప్పుకొని ముడుచుకుని పడుకున్నాడు. కిటికీలోంచి ఈదురుగాలులు వీస్తుంటే, చలి ఇంకా ఎక్కువ కాసాగింది. అందుకే, కిటికీలు మూద్దామని వెళ్లాడు. కిటికీ తలుపులు మూస్తుండగా, తమ ఇంటి పక్కనే ఉన్న చింతచెట్టు కింద ఓ ముసలవ్వ కనిపించింది. ఆ అవ్వ చలికి వణుకుతూ, చాలీచాలని దుప్పటి కప్పుకొని ముడుచుకుని పడుకున్నది. ఆ దుప్పటికి అక్కడక్కడా రంధ్రాలు ఉన్నాయి. దాంతో ఆ అవ్వ ఇంకా వణికిపోతున్నది. ఆ దృశ్యాన్ని చూసి రాము చలించిపోయాడు. 'ఇంత చలిలో ఎలా ఉంటుందో పాపం!' అనుకుంటూ, ఆ అవ్వ గురించే ఆలోచిస్తూ ఎప్పటికో నిద్రపోయాడు. మరుసటి రోజు తను ఎప్పటినుంచో జమచేసిన గల్లాపెట్టె తాళం తీశాడు. పైసలన్నీ లెక్క పెడితే.. వెయ్యి రూపాయల దాకా ఉంది. వెంటనే ఆ డబ్బు తీసుకుని వెళ్లి, ఓ మంచి దుప్పటి కొన్నాడు. దాన్ని తీసుకువచ్చి చెట్టు కింద ఉన్న అవ్వకు ఇచ్చాడు. దాన్ని చూసిన ఆ అవ్వ కళ్లలో ఆనంద బాష్పాలు రాలాయి. అప్పుడే ఇంటికి వచ్చిన రాము అమ్మానాన్న.. ఇంట్లో గల్లాపెట్టెలో డబ్బులు లేకపోవడం చూసి కంగారు పడ్డారు. ఇంతలో ఏవో మాటలు వినిపిస్తుంటే.. కిటికీలోంచి బయటికి చూశారు. వాళ్లకు చెట్టు కింద రాము, అవ్వ కనిపించారు. ''అవ్వా! ఈరోజు నుంచి నీకు చలి ఉండదు. దీన్ని చక్కగా కప్పుకొని నిద్రపో!'' అన్నాడు రాము. ''చల్లగా ఉండు నాయనా!'' అంటూ దీవించింది అవ్వ. అది చూసి రాము తల్లిదండ్రులు.. చిన్న వయసులోనే తమ కొడుకు చేస్తున్న మంచి పనికి ఎంతో సంతోషించారు.

**- కనుమ ఎల్లారెడ్డి**

### పూరించండి

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**



_an



_rab

### పదసృష్టి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.


**Around**

Ex : Run



### దారి చూపండి


**పిల్ల ఎలుగుబంటి.. తన తల్లిని చేరే మార్గం చెప్పండి.**



### చిటర్ హ్యాండ్స్

**మణికంఠ అనితేజ్** ఎల్లారెడ్డి.





### టంగ్ ట్విస్టర్స్

Near a ear, a nearer ear, a nearly eerie ear.

జవాబులు : 1. నర్మద, తపతి, 2. అల్లూరి సీతారామరాజు, 3. 60-70 శాతం, పూరించండి : CAN, CRAB

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com